క్లుప్తంగా

సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేసిన కేంద్రమంత్రి



కుట్టు మిషన్లు, సైకిళ్లు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి జెడ్పీ పాఠశాల పేద విద్యార్థినులకు కరీంనగర్ రోటరీ క్లబ్ నుంచి మంజూరైన సైకిళ్లు, గ్రామంలోని పేద మహిళలకు కుట్టుమిషన్లను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ బుధవారం పంపిణీ చేశారు. కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వెంకటకిషన్, కార్యదర్శి పాక పవనకృష్ణ, ఉపాధ్యాయుడు ఓదెలు కుమార్ పాల్గొన్నారు.

అయోధ్యకు రైలు నడపాలని వినతి

జమ్మికుంట: పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంలో శిక్షణ పొందిన లబ్ధిదారుల సమావేశానికి హాజరుకావాలని, అయోధ్య దర్శనానికి భక్తుల సౌకర్యం కోసం రైలు నడపాలని వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత వస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు పొనగంటి రవికుమార్, గాండ్ల సంపత్, చిర్యాల విజయ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

సన్మానం

శంకరపట్నం: బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షుడిగా ఏనుగల అనిల్ రెండోసారి ఎంపిక కావడంతో కరీంనగర్‌లో కేంద్రహోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, సమ్మిరెడ్డి, దండు కొంరయ్య, అశోక్, రాజు,సారయ్య తదితరులు ఉన్నారు.

వీణవంక పీహెచ్‌సీ తనిఖీ

వీణవంక: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాక్సిన్ నిల్వ, మందులను పరిశీలించారు. ఓపీ వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీని శుభ్రంగా ఉంచుకోవాలని, గర్భిణుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి చందు, వైద్యాధికారి వరుణ ఉన్నారు.

పొదుపు సంఘం ఆర్థికసాయం



నగదు అందిస్తున్న శారద, సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మహిళా పొదుపు సంఘం సభ్యురాలు రాదారపు లచ్చవ్వ ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబానికి సంఘం సభ్యులు బుధవారం రూ. 67,304 అందజేశారు. సైదాపూర్ పొదుపు సమితి అధ్యక్షురాలు శారద, బొమ్మనపల్లి పొదుపు సంఘం అధ్యక్షురాలు సులోచన, ఉపాధ్యక్షురాలు మౌనిక, పాలకవర్గ సభ్యులు నన్నే సరోజన, పెద్దపల్లి లావణ్య, ఎండీ షహీన్, మామిడి లక్ష్మి, చట్ల సరవ్వ, తాళ్ల ప్రమీల, కత్తెరమ్మల పద్మ, ఉప్పుల రజిత, గుండేటి కోమల, సమితి గణకులు కోడం పద్మ, భోజనపల్లి సంధ్యారాణి పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక



ప్రశంసా పత్రం అందుకుంటున్న వైశాలి

గన్నేరువరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని పత్తి వైశాలి ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్‌టీఏ) పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో రామయ్య తెలిపారు. మంగళవారం జిల్లా స్థాయిలో అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. బుధవారం విద్యార్థితో పాటు గైడ్ టీచర్ కె. సుప్రియని అభినందించారు.

ఎల్‌వోసీ అందజేత



హుజూరాబాద్: మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లికి చెందిన సమ్మెట సాయిరాంకు సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ చేయూతనందించారు. చికిత్సకు డబ్బులు లేవనే విషయం గ్రామానికి చెందిన అర్జున్ ద్వారా తెలుసుకొని రూ.1.25 లక్షల ఎల్‌వోసీ అందజేసి ఔదార్యం చాటుకున్నారు.



జమ్మికుంట: కోరపల్లిలో గ్రామస్తుల ఆందోళన



గన్నేరువరం: పారువెల్లలో ప్రశ్నిస్తున్న మహిళ

రెండో రోజూ నిరసనలు

హుజూరాబాద్: మండలంలోని గ్రామాలతోపాటు పట్టణంలోని వివిధ వార్డుల్లో సభలు అధికారులు నిర్వహించినట్లు ఎంపీడీవో సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. రాంపూర్‌లో అర్హుల లిస్టులో పేరులేకపోవడంతో పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు.

వీణవంక: మండలంలోని వివిధ గ్రామాల సభల్లో గందరగోళం నెలకొంది. పోతిరెడ్డిపల్లిలో అర్హుల పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు. అర్హులందరికి పథకాలు అందాలని నాయకులు అధికారులకు సూచించారు.

ఇల్లందకుంట: మండలంలోని గ్రామ సభల్లో జాబితాలో పేర్లు రాని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అనర్హుల పేర్లు వచ్చాయని అధికారులను నిలదీశారు. మండల కేంద్రంలో అధికారులను నిలదీసే క్రమంలో పోలీసులు, ప్రజలకు మధ్యతోపులాట జరిగింది. సిరిసేడులో ప్రతిపక్ష నాయకులు ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించగా ఆగ్రహానికి గురైన అధికార పార్టీ మద్దతుదారులు బీఆర్‌ఎస్ హయాంలో చేసిందేమిలేదని ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం నడిచింది. చిన్నకోమిటిపల్లిలో పారిశుధ్య పనుల చేపట్టడం లేదని కార్యదర్శిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిగురుమామిడి: వివిధ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం రసాభసాగా మారింది.

మానకొండూర్/మానకొండూర్‌రూరల్: వివిధ గ్రామాల ప్రజలు లిస్టుల్లో పేర్లు రాలేదని అధికారులతో గొడవకు దిగారు. అర్హులైన వారందరు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలపడంతో గొడవ సద్దు మణిగింది.

గన్నేరువరం: ఇదేమీ ప్రజాపాలన అంటూ ప్రజలు గ్రామసభల్లో అధికారులను ప్రశ్నించారు. అక్కడక్కడ పోలీసులు శాంతపరిచిన ప్రజలు అధికారులపై మండిపడ్డారు. అర్హులకు మొండిచేయి చూపారని, ఏ ప్రాతిపదికన పథకాలకు ఎంపిక చేశారని ప్రశ్నించారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించగా ఎన్ని సార్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

గంగాధర: ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ నారాయణపూర్ జీపీ పరిధి ఇస్తారిపల్లి గ్రామ మహిళలు గ్రామ సభలో మంత్రులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.

రామడుగు: మండలంలో గ్రామసభలు రసాభాసగా సాగాయి. జాబితాలపై గొడవకు దిగారు.

జమ్మికుంట: మున్సిపల్, మండలంలో వార్డు, గ్రామసభలు రసాభాస, అధికారుల నిలదీత మధ్య సాగాయి. అబాది జమ్మికుంటలో బీఆర్‌ఎస్ నాయకులు బ్యానర్ తొలిగించి, డ్రైనేజీలో వేశారు.

శంకరపట్నం: ధర్మారం గ్రామసభలో రెవెన్యూ ఉద్యోగి సెల్‌ఫోన్‌లో నిమగ్నమయ్యారు. ఎంపీవో ప్రభాకర్ ప్రసంగిస్తుండగా సెల్‌ఫోన్‌లో లీనం కావడం చర్చనీయాంశమైంది.



మానకొండూర్‌లో మాట్లాడుతున్న అధికారులు



రామడుగు: సమస్య విన్నవిస్తున్న గ్రామస్తులు



చిగురుమామిడి: అధికారులను నిలదీస్తున్న ప్రజలు



ఇల్లందకుంట: ప్రజలను అదుపు చేస్తున్న పోలీసులు



వీణవంక: పోతిరెడ్డిపల్లిలో ప్రశ్నిస్తున్న గ్రామస్తులు



జమ్మికుంట: డ్రైనేజీలో సభ బ్యానర్



గంగాధరలో నిలదీస్తున్న మహిళలు



గన్నేరువరంలో పేరు లేదని విలపిస్తున్న మహిళ



చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్ గ్రామశివారులోని సాగునీటి కాలువలో గుర్తు తెలియని రైతులు పడేసిన పాడిపశువు కళేబరాన్ని బుధవారం తొలగించారు. కాలువ టన్నెల్ వద్ద కళేబరం చిక్కుకుపోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేయగా ఈ నెల 20న 'సాక్షి'లో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. అధికారులు తక్షణమే స్పందించి జేసీబీ సాయంతో కళేబరాన్ని బయటకు తీసి పాతిపెట్టారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

గ్రామ, వార్డు సభల్లో దరఖాస్తుల వెల్లువ



హుజూరాబాద్: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, కౌన్సిలర్, అధికారులు



సైదాపూర్: రాయికల్ తండాలో..



శంకరపట్నం: కేశవపట్నంలో..

హుజూరాబాద్: అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అధికారులకు సూచించారు. పట్టణంలోని కాకతీయ కాలనీలో కౌన్సిలర్ పైళ్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్డు సభలో మాట్లాడారు.

సైదాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. వివిధ పథకాల జాబితాను చదివి వినిపించారు. పేర్లు రానివారి నుంచి దరకాస్తులు స్వీకరించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు నిరంతర ప్రక్రియ అన్నారు. ఇప్పుడు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో ఖాజాబసీరొద్దీన్, ఏవో వైదేహీ,పశువైద్యాధికారి విజేందర్‌రావు, జీపీ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిషన్‌నాయక్, మాజీ సర్పంచ్ భిక్షపతి పాల్గొన్నారు.

శంకరపట్నం: గ్రామసభలో ప్రకటించిన జాబితాలో పేర్లు రాని పేదలు అధికారులకు దరఖాస్తులు అందించారు. కేశవపట్నంలో 630 మంది ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకటించారు.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు



బస్సు డ్రైవర్లకు సూచనలిస్తున్న ఎంవీఐ కె. వేణు

హుజూరాబాద్: డ్రైవర్లు తప్పనిసరి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని హుజూరాబాద్ ఎంవీఐ కె. వేణు అన్నారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల బస్సులను కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తనిఖీ చేశారు. బస్సుల కండీషన్‌ను ప్రతిరోజు చెక్ చేయాలని సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపొద్దని, బస్సులను నెమ్మదిగా నడపాలని, విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. మూలమలుపులు, స్పీడ్ బ్రేకర్ల వద్ద సిగ్నల్స్ తప్పనిసరి వినియోగించాలన్నారు. రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డు గుర్రం శ్రీకాంత్ గౌడ్, బస్సు డ్రైవర్లు ఉన్నారు.

నూతన కార్యవర్గం



యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు

గన్నేరువరం: గన్నేరువరం యాదవ సంఘం యూత్ కమిటీ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు సందవేణి ప్రశాంత్‌యాదవ్ తెలిపారు. అధ్యక్షుడిగా జీల మధు, ఉపాధ్యక్షుడిగా ముడికె రాకేశ్, కోశాధికారిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్, కార్యదర్శిగా ముక్కెర శేఖర్, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కాల్వ రాజు, ముడికె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సంపత్, కోశాధికారి సందవేణి రాములు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాసవీ మెన్స్ గ్రేటర్..



సభ్యులను సన్మానిస్తున్న నిర్వాహకులు

హుజూరాబాద్: పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో వాసవీ వనితా క్వీన్స్ క్లబ్, వాసవీ గ్రేటర్ మెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మెన్స్ గ్రేటర్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా శ్రావణ్, సెక్రటరీగా నాగరాజు, ట్రెజరర్‌గా సాయితేజ ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్ రాధిక, ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు హరిశంకర్ ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



జీవామృతం తయారు చేస్తున్న రైతు, తదితరులు

జమ్మికుంట: మండలంలోని వెంకటేశ్వరపల్లిలో జీఎన్ఎన్ఎస్(గ్రామ నవ నిర్మాణ సమితి), కేవీకే ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై బుధవారం అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన రామడుగు లక్ష్మీసంపత్‌రావు ఇంటి వద్ద సహజ వనరులతో ఎకరా భూమికి కావాల్సిన జీవామృత ఎరువు తయారు చేశారు. జీవామృతంతో నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు సంఖ్య పెరిగి భూసారం పెరుగుతుందన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, ఆరోగ్యకర, నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ దేవునూరి రవీందర్, ఫీల్డ్ ఫెసిలిటేటర్ గిరవేన అభిషేక్‌యాదవ్, రైతులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ



మల్లికార్జునస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, రాజేందర్‌రావు, తదితరులు

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామంలో 25, 26వ తేదీల్లో జరిగే శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎల్ఎండీలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం జాతర కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. జాతరకు రావాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు, ఆలయ చైర్మన్ పర్శరాములు, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుతిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు రాములు, డైరెక్టర్ వొడ్నాల నర్సయ్య, పురంశెట్టి బాలయ్య, గువ్వ వీరయ్య, జక్కనపల్లి సత్తయ్య, సముద్రాల జానీ, దుడ్డు నాగరాజు, మర్రి వెంకటమల్లు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనం కోసమే బ్రిడ్జి నిర్మాణం

గన్నేరువరం: గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల్లోని ప్రజల ప్రయోజనం కోసం మానేరు వాగుపై మైలారం మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్ వరకు బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ కోరారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులు వెలిచాల రాజేందర్‌రావును బుధవారం ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో కలిశారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణం కోసం ఇటీవల అఖిల పక్షం సమావేశంలో తీర్మానం చేసిన పత్రాన్ని అందజేశారు. 120 గ్రామాలకు అనుకూలంగా ఉండేవిధంగా ఉండాలని తీర్మానం చేశామని, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పురంశెట్టి బాలయ్య, గువ్వ వీరయ్య, చింతలపెల్లి నర్సింహారెడ్డి, జక్కనపల్లి సత్తయ్య, ఆలయ చైర్మన్ వరాల పర్శరాములు, దుడ్డు మల్లేశం, డైరెక్టర్ వొడ్నాల సత్తయ్య, మైసంపల్లి తిరుపతి, వరాల సతీష్, సుద్దాల రాయమల్లు, గువ్వ పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాదీపం అంబేడ్కర్



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, కాలనీవాసులు

హుజూరాబాద్: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు అన్నారు. బుధవారం మున్సిపాలటీ పరిధి ఇప్పల నర్సింగాపూర్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవం సందర్భంగా సంవిధాన్ గౌరవ అభియాన్‌లో భాగంగా ఎస్సీకాలనీలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించి రాజ్యాంగం గొప్పతనం తెలియజేశారు. అణగారిన వర్గాల ఆశాదీపం అంబేడ్కర్ అని కొనియాడారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిచడం గొప్ప విషయమన్నారు. మహిళలు రాజకీయంగా ఎదగాలనీ 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ సారయ్య, కొలిపాక శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు బొడ్డు మహేష్, నాయకులు సంజీవ్, రాజశేఖర్, రాజు, సంజీవరెడ్డి, కొమురయ్య, సమ్మిరెడ్డి, హరీశ్, హృతిక్, వీరయ్య, అనిల్, రామ్‌రెడ్డి, మల్లారెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణం కూల్చివేత



కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని గాయత్రినగర్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఆర్చీని నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బుధవారం కూల్చివేశారు. 31వ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ రోడ్ నంబర్-4లో అనుమతి లేకుండా కొంతమంది ఆర్చీ నిర్మిస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు అందడంతో టీపీఎస్ తేజస్విని ఆధ్వర్యంలో పూర్తిగా తొలగించారు.

పెండింగ్ బిల్లులు, డీఏలు చెల్లించాలి

కరీంనగర్: పెండింగ్ బిల్లులు, డీఏలను చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్య డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని భగత్‌నగర్ భగవతి పాఠశాలలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయ సు పెంచడం సమంజసం కాదని, ఇది నిరుద్యోగులకు అశనిపాతం లాంటిదన్నారు. రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాస్, రామస్వామి, రాష్ట్ర నాయకులు కిషన్‌రావు, రాజమల్లు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలి

కరీంనగర్‌రూరల్: దుర్శేడ్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన చేసే ప్రాంతంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు బుధవారం పంచాయతీ కార్యదర్శి పద్మకు వినతిపత్రం అందించారు. వచ్చే నెల 5న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉందని, భక్తులకు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. గుంతలమయంగా ఉన్న రోడ్లపై మట్టి పోసి, చదును చేయాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు సుంకిశాల సంపత్‌రావు, కోరుకంటి వేణుమాధవరావు, గాజుల అంజయ్య, నందాల తిరుపతి పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్‌సిటీ: కరీంనగర్ ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని జంతుశాస్త్ర విభాగంలో ఒకటి, వృక్ష శాస్త్ర విభాగంలో ఒకటి, ఆంగ్ల విభాగంలో ఒకటి మొత్తం మూడు గెస్ట్ లెక్చరర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని ప్రిన్సిపాల్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై, దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

హామీలు అమలు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లందకుంట: ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్‌ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ కో ఆర్డినేటర్ జవ్వాజి కుమారస్వామి(జేకే) అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంపీడీవో రాజేశ్వర్‌రావుకు నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచినా హామీలను అమలు చేయకపోవడం సిగ్గు చేటని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్నరాయుడు, నాయకులు ముస్తఫా, జవ్వాజీ చిరంజీవి, ప్రమోద్, పీకేఆర్ సేవా సమితి అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.